
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 63
పేజీలు : 3
ఆదివారం 21.09.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## 80 గజాల్లో ఇళ్లు
# రూ.10లక్షల లోపే
# జోరుగా కబ్జా బిజినెస్




### రూ.4500 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు

**టీ మీడియా, సెప్టెంబర్ 20,హైదరాబాద్ :**
: హైదరాబాద్?లోని ఐటీ కారిడార్?కు 10.కి.మీ దూరంలో ఉన్న గాజులరామారంలోని ప్రభుత్వ భూమి రెండు నెలల క్రితం పక్కా ఇళ్లు నిర్మించారు. ఇక్కడ వందల ఎకరాల ప్రభుత్వ భూముల్లో పక్కా నిర్మాణాలు వెలిశాయి. స్టేట్? ఫైనాన్స్ కార్పొరేషన్?, టీజీఐఐసీ, హెచ్?ఎండీఏ, హౌసింగ్?బోర్డు విభాగాలకు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వాలు భూములిచ్చారు.ఆయా విభాగాలు తమ కార్యకలాపాలు ప్రారంభించకపోవడంతో కొందరు అక్రమార్కులు గత మూడు, నాలుగేళ్లుగా పథకం ప్రకారం భూములను కబ్జా చేస్తున్నారు. అక్కడ 60,80 గజాల్లో ఇళు నిర్మించి రూ.5లక్షల నుంచి రూ. 10లక్షలకు విక్రయిస్తున్నారు. ఇవన్నీ తెలిసినా ఆయా విభాగాల అధికారులు కళ్లు మూసుకున్నారు. తాజాగా సర్వే నంబరు 307లో ఇళ్లు నిర్మించడంతో పాటు స్థలాలు చదును చేస్తున్నారు.అధికారుల సహకారం విద్యుత్, నల్లా కనెక్షన్ల మంజూరు : హైదరాబాద్?లోని కుత్బుల్లాపూర్? మండలం గాజులరామారంలోని ప్రభుత్వ స్థలాలను అక్కడున్న కొందరు చోటామోటా నేతలు క్రమంగా సొంతం చేసుకుంటున్నారు. మూడున్నరేళ్లలో ఏకంగా 103 ఎకరాల భూములు ఆక్రమించేశారు. ఆ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్? విలువ రూ. 40-50 కోట్ల వరకు ఉంటుంది. ఆ లెక్కన రూ.4500 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంత మయ్యాయి. కుత్బుల్లా పూర్, గాజులరామారం, చింతల్? పరిసర ప్రాంతాల్లో ఎకరా మార్కెట్? సింగిల్? బెడ్?రూమ్? ఇల్లు నిర్మించి అమ్మేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, విద్యుత్? అధికారుల్లో కొందరు వీరికి సహకరిస్తుండడంతో కరెంటు మీటర్లొస్తున్నాయి. నల్లా కనెక్షన్లూ ఇస్తున్నారు. దీంతో కొందరు అప్పులు చేసి మరీ సొంత ఇళ్లు కొంటున్నారు. వీటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులు బహుళ అంతస్తుల భవనాలను కట్టుకుని, ఖరీదైన కార్లలో తిరుగుతున్నారు.

**ఫిర్యాదు చేసినప్పుడే**
గాజులరామారంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని కేవలం పత్రికల్లో కథనాలొచ్చినప్పుడు అక్కడి స్థానికులు ప్రభుత్వ అధికారులు, హైడ్రాకు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే రెవెన్యూ, పోలీస్? అధికారులు స్పందిస్తున్నారు.

**థాయ్‌లాండ్‌కు వెళ్లి జల్సాలు**
ఈ ప్రభుత్వ భూములను ఆక్రమించిన కబ్జాదారులకు సహకరించిన ఒక రెవెన్యూ ఇన్?స్పెక్టర్? వారిచ్చిన మామూళ్లతో థాయ్?లాండ్?కు వెళ్లి కాసినోలో జల్సా చేసినట్లు తెలిసింది. మరో ఇద్దరు గ్రామ రెవెన్యూ అధికారులు అక్రమార్కుల నుంచి రెండేళ్ల క్రితం రూ.లక్షలు తీసుకోగా విషయం తెలిసిన మేడ్చల్? జిల్లా కలెక్టర్? వారిపై వేటు వేశారు. గత సంవత్సరం ఆగస్టులో హైడ్రా అధికారులు సర్వే నంబరు 329/1లో 51 సింగిల్? బెడ్?రూమ్? ఇళ్లు కూల్చేశారు. అధికారుల దృష్టి మళ్లగానే మళ్లీ నిర్మాణాలు చేపట్టారు.

## అక్కా-చెల్లెళ్లకు
# మీ రేవంతన్న కానుక
### ఒక్కొక్కరికి రెండు బతుకమ్మ చీరలు పంపిణీ



**టి మీడియా, సెప్టెంబర్ 20, హైదరాబాద్** : బతుకమ్మ పండుగ సమీపిస్తున్న వేళ మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 'అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరిట చేనేత చీరల పంపిణీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ నెల 21వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సంబురాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఒక్కో మహిళకు ఒక చీర కానుకగా ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుత ప్రభుత్వం అందుకు భిన్నంగా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు రెండు చొప్పున ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. మెప్మా ద్వారా నగరపాలక, పురపాలక సంఘాల పరిధిలోని సభ్యుల వివరాలు, డీఆర్డీవో ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాంతాల్లోని సభ్యుల వివరాలు సేకరించాలని పీడీలకు ఆదేశాలు జారీ చేసింది.మహిళలకు 12 రకాల చీరలు పంపిణీ : మెదక్ జిల్లాలోని 21 మండలాల్లో 13,256 సంఘాలు, పురపాలికల్లో 2 వేల గ్రూపులు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా సంఘాల్లోని సభ్యులు కలిపి మొత్తం 1.58 లక్షల వరకు ఉన్నారు. వీరికి 12 రకాల చీరలను పంపిణీ చేయనున్నారు. త్వరలో చీరలు జిల్లాకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. మెదక్, చేగుంట, నర్సాపూర్, అల్లాదుర్గంలోని గోదాముల్లో చీరలను నిల్వ ఉంచి, మండలాలు, పట్టణాలకు చేర్చాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గతానికి భిన్నంగా చీరలను తయారు చేయించారని అధికారులు తెలిపారు. డీఆర్డీఓ, మెప్మా సంఘాలకు కలిపి జిల్లాకు త్వరలో చీరలు రానున్నాయని మెప్మా పీడీ హన్మంత్ వెల్లడించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1,13,670 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. వీళ్లందరికీ రెండేసి చీరలు ఇవ్వాలి. జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాలో 3,39,110 మంది ఉన్నారు. వీరి కోసం 6,78,220 చీరలు అవసరం. ఉమ్మడి జిల్లాలో 9,05,560 చీరలు పంపిణీ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయనున్నారు. ఒకేసారి ఇంత స్థాయిలో పంపిణీ చేస్తుందా? కొంత మందికే ఇచ్చి మిగతావారికి దసరా నాటికి చేరవేస్తారా? అనేది చూడాలి.


**ఈసారి కేవలం వారికి మాత్రమే చీరలు : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి బతుకమ్మ చీరలను పంపిణీ చేయనుంది. అయితే గత ప్రభుత్వంలో ఆధార్ కార్డులున్న ప్రతి మహిళకు చీరలను బతుకమ్మ కానుకగా ఇచ్చేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు మాత్రమే చీరలను ఇవ్వాలని నిర్ణయించింది.**

**బతుకమ్మ చీరలపై విమర్శలు**
గత ప్రభుత్వం ఈ పథకాన్ని మొదలుపెట్టగా, ప్రజల నుంచి పలు విమర్శలు వచ్చాయి. నాసిరకం చీరలను కానుకగా ఇస్తున్నారని మహిళలు ఆరోపించారు. పండుగకు ఇలాంటి చీరలు ఎవరైనా ధరిస్తారా అంటూ మండిపడ్డారు. కొన్ని సందర్భాల్లో ఆ చీరలను బట్టలు తీసుకుని వస్తువులు ఇచ్చేవారికి ఇచ్చేవారు. అప్పట్లో ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్? అయ్యింది. కొందరు అయితే వాటిని కాల్చేసిన ఉదంతాలూ ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వాటిని పూర్తి స్థాయిలో పంపిణీ చేయక పంచాయతీ కార్యాలయాల్లోనే ఉండిపోయాయి.

## తెలంగాణలో మొదలైన
# దసరా సందడి
### - నగరం వదిలి పల్లెబాట పట్టిన జనం

**టి మీడియా, సెప్టెంబర్ 20, హైదరాబాద్:** దసరా పండుగ రావడంతో అప్పుడే నగరవాసులు సొంతూళ్ల బాట పట్టారు. సోమవారం నుంచి దసరా సెలవులు ఆరంభమవుతుండటం, ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఉండటంతో శనివారం సాయంత్రమే నగరంలోని ప్రజలు పల్లెబాట పట్టారు. దీంతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి (65వ నంబర్)లో వాహనాల రద్దీ పెరిగింది. శనివారం పాఠశాలల సమయం ముగిసిన అనంతరం విజయవాడ వైపు వాహనదారులు బారులు తీరి వెళ్లడం కనిపించింది.

**పల్లెబాట పడుతున్న నగరవాసులు**
పట్నవాసులంతా ఒక్కసారిగా పల్లెబాట పట్టడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు రద్దీ భారీగా నెలకొంది. హైదరాబాద్?లోని మహాత్మాగాంధీ బస్ స్టేటన్, జూబ్లీ బస్ స్టేషన్?తో పాటు దిల్?సుఖ్? నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్ చౌరస్తాలలో రద్దీ భారీగా ఉంది. దసరా రద్దీని తట్టుకునేలా ఇవాళ్టి నుంచి ఆర్టీసీ స్పెషల్? బస్సులు ప్రారంభించింది. మొత్తం 7,754 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీ ఉంటుంది.తెలంగాణలో మొదలైన దసరా సందడి - భాగ్యనగరం వదిలి



పల్లెబాట పడుతున్న జనం

సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ స్వగ్రామాలకు వెళ్లే వారితో కిటకిటలాడుతోంది. చిన్నారులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఊర్లకు పయనమయ్యారు. ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్ కామారెడ్డి సిద్దిపేట సిరిసిల్ల కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు పెద్ద ఎత్తున జూబ్లీ బస్ స్టేషన్?కు చేరుకుంటున్నారు. దసరా పండుగ పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.మరోవైపు విజయవాడ వెళ్లే జాతీయరహదారి 65పై పంతంగి టోల్ ప్లాజా, చౌటుప్పల్, చిట్యాల వద్ద రద్దీ కారణంగా వాహనాలన్నీ నెమ్మదిగా కదులుతున్నాయి. పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పల్లెలన్నీ కళకళలాడబోతున్నాయి. జాతీయ రహదారులపై వాహనాల రద్దీ కారణంగా అలర్ట్ అయిన పోలీసులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇవాళ్టితో పాటు రేపు ఆదివారం, ఎంగిలిపూల బతుకమ్మ కావడంతో ఉదయం కూడా రద్దీ కొనసాగనుంది. రాచకొండ, నల్గొండ, సూర్యాపేట జిల్లా పోలీసులు విజయవాడ జాతీయ రహదారిపై ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేలా సిద్ధమయ్యారు.అక్టోబర్ 3 వరకు సెలవులు : తెలంగాణ రాష్ట్రంలో దసరా సెలవులను సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు అన్ని పాఠశాలలకు సెలవులు ఉంటాయని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసారి అక్టోబర్ 2వ తేదీన గాంధీజయంతి రోజునే దసరా పండుగ వచ్చింది.ముందస్తు రిజర్వేషన్? సౌకర్యం : ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ముందస్తు రిజర్వేషన్లను సంస్థ అధికారిక వెబ్ సైట్ tgsrtcbus.inలో చేసుకోవాలని సంస్థ సూచించింది. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు.



## అసోం రైఫిల్స్ కాన్వాయ్‌పై
# కాల్పులు
### - ఇద్దరు జవాన్లు మృతి

**టి మీడియా, సెప్టెంబర్ 20,మణిపూర్ :**
మణిపూర్‌లో సాయుధ బలగాలపై కాల్పులు కలకలం సృష్టించాయి. రాజధాని ఇంఫాల్ నుంచి బిష్ణుపూర్ వైపు వెళుతున్న అసోం రైఫిల్స్ కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకొని కొందరు దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మరో ఐదుగురు జవాన్లు గాయపడినట్లు సమాచారం. ఘటన సమయంలో వాహనంలో 33 మందికిపైగా జవాన్లు ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు మణిపూర్‌లోని సబాల్ లైకే ప్రాంతంలో సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగింది. ఈ దాడిలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జెసిఓ)తో సహా ఇద్దరు అసోం రైఫిల్స్ సిబ్బంది మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారుదుండగుల కోసం అసోం రైఫిల్స్, రాష్ట్ర పోలీసులు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన వారిని ఇంఫాల్?లోని రీజనల్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఈ ఘటనను మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో అమరులైన జవాన్ల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. సాయుధ బలగాలపై దాడి చేయడాన్ని హేయమైన చర్యగా మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ పేర్కొన్నారు. కాన్వాయ్‌పై దాడి ఘటన షాక్‌కు గురిచేసిందన్నారు. దుండగులకు కఠిన శిక్ష తప్పదన్నారు.మన వీర సైనికులపై దాడి జరిగిన విషయం నాకు తీవ్ర కలవరాన్ని కలిగించింది. ఇద్దరు జవాన్లు మరణించడం, మరికొందరు గాయపడటం మనందరికీ క్రూరమైన దెబ్బ. వీరమరణం పొందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. వారి ధైర్యం, త్యాగం ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతుంది. ఈ ఘోర నేరానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన శిక్ష తప్పనిసరిగా విధించాలి' అని ఆయన బిరెన్ సింగ్ అన్నారు.ఈ ఘటనపై ఆసోం రైఫిల్స్ సంబంధించింది. మణిపూర్?లో విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై దాడి జరిగింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఎన్?బీ సబ్ శ్యామ్ గురుంగ్, రంజిత్? సింగ్ కశ్యప్?లకు నివాళు లర్పించారు. సైనికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# హైకోర్టు సిజే తో సీఎం రేవంత్ సమావేశం
### -ప్రాధాన్యత క్రమం లో సమస్యలు పరిష్కారం



**టి మీడియా,సెప్టెంబర్ 20,హైదరాబాద్ బ్యూరో:**
రాష్ట్రంలో న్యాయ వ్యవస్థకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన, న్యాయస్థానాల్లో సిబ్బంది నియామకం వంటి అంశాలపై తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ గారు, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గ సమావేశమయ్యారు.రాష్ట్రంలో ముఖ్యంగా కొత్త జిల్లాల్లో కోర్టు భవనాలు, ముఖ్యమంత్రి మౌలిక వసతులను కల్పించడంతో పాటు అవసరమైన మేరకు సిబ్బంది నియామకాలను చేపట్టాలని జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ గారు సూచించారు. ఈ అంశాలకు సంబంధించి పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చారు.ప్రాధాన్యత క్రమంలో వివిధ జిల్లాల్లో కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా సిబ్బందిని నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జరిగిన ఈ సమావేశంలో జస్టిస్ సామ్ కోశి గారు, జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి గారు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు గారు, అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఆ నెయ్యి తిన్నారో.. పోయారే.!



**టి మీడియా, సెప్టెంబర్ 20విశాఖపట్నం బ్యూరో, :** విశాఖలో కల్తీ నెయ్యి తయారీ ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ అధికారులు బయటపెట్టారు. ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించడంతో.. రంగంలోకి దిగారు. అక్కడ నెయ్యి తయారీ విధానాన్ని చూసి నిర్ఘాంతపోయారు అధికారులు. ఓ లాడ్జిలో గదిని అద్దెకి తీసుకుని.. ఓ కుటీర పరిశ్రమని ఏర్పాటు చేసి.. ఏకంగా కల్తీ నెయ్యిని తయారుచేస్తుంది ఓ ముఠా. వివరాల్లోకి వెళ్తే.. విశాఖ పూర్ణ మార్కెట్.. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం. మార్కెట్ సమీపంలోని విశ్రాంత్ లాడ్జిలో జరుగుతుంది ఈ కల్తీ నెయ్యి వ్యవహారం. బళ్లారికి చెందిన లక్ష్మీపతి, శ్రీధర్, రాజశేఖర్ విశాఖలో వాలిపోయారు. బెంగళూరు నుంచి.. ఓ రకమైన క్రీమును దిగుమతి చేసుకున్నారు. వనస్పతి, క్రీమ్ ను మరగబెట్టి.. కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నారు. సువాసన వచ్చేందుకు ఎసెన్స్, నెయ్యిల రంగు కనిపించేందుకు కలర్స్ వాడుతున్నారు. నెయ్యి క్రీము కలిపి కొంతసేపు వేడి చేసిన తర్వాత.. వాటిలో రంగు రసాయనం వేసి నెయ్యిని సిద్ధం చేస్తున్నారు. వాటిని బాటిల్స్ లోనూ, పాలిథిన్ కవర్లలో ప్యాక్ చేసి అమ్మేస్తున్నారు.

**ఆవు నెయ్యిగా అమ్మకాలు..!**

తయారు చేసిన కల్తి నెయ్యిని.. క్యాటరింగ్ ఏజెన్సీలకు అమ్మేస్తున్నారు. రెస్టారెంట్లకు, బేకరీలకు, స్వీట్ షాపులకు అమ్ముతున్నట్లు అధికారులు ప్రాథమికంగా సమాచారాన్ని సేకరించారు. కిలో 350 నుంచి 400 ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. 120 కిలోల నకిలీ నెయ్యి గుర్తించారు సీజ్ చేశారు అధికారులు. ఏడాది నుంచి గుట్టుచప్పుడు కాకుండా కల్తీ నెయ్యి దందాకు పాల్పడుతున్నట్లు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ భరత్ అన్నారు. శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అప్పారావు.

**సువాసన మాత్రం సూపర్.. కానీ ఈ నెయ్యి తింటే గుండె ఆగిపోవడం ఖాయం.**

స్వచ్ఛమైన ఆవు నెయ్యిగా అమ్మకాలు చేస్తున్న ఈ కల్తి నెయ్యి తయారీ వ్యవహారం చూసి అధికారులే విస్తుపోయారు. పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు.. వనస్పతి క్రీమ్ రసాయనాలు కలిపి నెయ్యి తయారీ అధికారులకే ఉలిక్కిపడేలా చేసింది. ఇటువంటి కల్తీ నెయ్యిలో అధిక మోతాదులో కొవ్వు ఉంటుందని, రసాయనాలు రంగులు కలిపిన ఈ నెయ్యి తింటే.. గుండె జబ్బులు రావడం ఖాయం అని అంటున్నారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఎటువంటి నెయ్యిని ఎక్కువ మోతాదులో పదేపదే తింటే గుండె ఆగిపోయి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందంటున్నారు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్.

**ఆవు నెయ్యి అని అమ్మేస్తున్నాం..!**

'మేం బళ్లారి నుంచి వచ్చాం.. తయారీని అక్కడే నేర్చుకున్నాం.. బెంగళూరు నుంచి కొన్ని వస్తువులు దిగుమతి చేసుకుంటున్నాం.. ఏడాదిలో కొన్నిసార్లు విశాఖ వచ్చి సీజన్కు అనుగుణంగా నెయ్యిని తయారు చేసి అమ్మకాలు చేస్తున్నాం. కిలో 350 రూపాయల వరకు విక్రయిస్తున్నాం. ఆవు నెయ్యి అని నమ్మించి సేల్ చేస్తున్నాం.' అని అన్నారు బళ్లారికి చెందిన కల్తీ నెయ్యి ముఠా సభ్యులు లక్ష్మీపతి, శ్రీధర్, రాజశేఖర్. అయితే.. ఈ కల్తీ నెయ్యి తయారీ ముఠాకు స్థానిక నుంచి ఎవరెవరు సహకరిస్తున్నారు అన్న దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఎంత జరుగుతున్న కనీసం లాడ్జి నిర్వాహకులకు ఎందుకు తెలియడం లేదు అనేది ఇప్పుడు అనుమానిస్తున్నారు. అద్దెను అధికంగా ఆశ చూపడం వల్లే వాళ్లకు నిర్వాహకులు అద్దెకిచ్చేసారా అన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి ముఠాలకు ఇల్లు అద్దెకిస్తే ఇల్లను కూడా సీజ్ చేస్తామని హెచ్చరిస్తున్నారు.




## వేములవాడలో దారుణం

- కారులో మాజీ కౌన్సిలర్ హత్య


**టి మీడియా, సెప్టెంబర్ 20,రాజన్న సిరిసిల్ల బ్యూరో :** మనుషులు మానవత్వాన్ని మరిచిపోయారు. డబ్బు, భూమి కావాలనే ఆశతో.. మానవతా విలువలు మరిచిపోయి.. స్వార్థం, రాక్షసత్వానికి అలవాటు పడుతున్నారు. డబ్బు కోసం మన, తన అనీ తేడాలు లేకుండా దారుణాలకు ఒడిగడుతున్నారు. సొంత వ్యక్తులను కూడా కడతేర్చుతున్నారు. దొంగతనాలు, మోసాలు చేస్తూ.. పోలీసులకు పట్టుబడి జైలుపాలు అవుతున్నారు. తాజాగా.. భూమి కోసం కొందరు దుండగులు ఓ దారుణానికి పాల్పడిన ఘటన వేములవాడ పట్టణంలో వెలుగు చూసింది.వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ పరిధిలోని అగ్రహారం వెంచర్ వద్ద దారుణం జరిగింది. కారులో రియల్ ఎస్టేట్ వ్యాపారి, మాజీ కౌన్సిలర్ రమేష్(48)ను గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేశారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం.. స్థానిక ఆసుపత్రికి తరలించారు. భూ తగాదాల విషయంలోనే హత్య జరిగినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుంచి రియల్ ఎస్టేట్ రంగంలో వివాదాస్పద వ్యక్తిగా రమేష్‌కు పేరున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే భూ తగాదాలలో పలుమార్లు రమేష్ జైలుకి వెళ్లి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర భద్రత ఏర్పాటు చేయండి

**టీ మీడియా ,సెప్టెంబర్ 20 ,ఆత్మకూరు :**



మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రతి వార్డుల్లో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల వద్ద భద్రత ప్రమాణాలతో కూడినటువంటి కంచెను ఏర్పాటు చేయాలని అదేవిధంగా పాఠశాలలకు దగ్గరగా ఉన్నటువంటి ఇల్లలకు దగ్గరగా ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల వద్ద కచ్చితంగా భద్రత ప్రమాణాలకు అనుగుణంగా భద్రత కంచెను ఏర్పాటు చేయాలి మరియు ట్రాన్స్ఫార్మర్ల ఎత్తును పెంచి ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా అదేవిధంగా పాత స్తంభాల వద్ద కొత్త స్తంభాల ను ఏర్పాటు చేసి వాటి స్థానంలోఉన్నటువంటి కంప చెట్లను తొలగించి ఎటువంటి పరిస్థితుల్లోనైనా విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని వెంటనే ప్రతి వార్డులో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల వద్దవిద్యుత్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈకి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించడం జరిగింది.



## రైళ్లు ఆగడానికి వినతి పత్రం

- బిజెపి నాయకులు

**టీ మీడియా, సెప్టెంబర్ 20 ,ఆత్మకూరు :**

భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మేర్వ రాజు ఆధ్వర్యంలో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ని కలిసి మదనాపురం రైల్వే స్టేషన్ శ్రీరామ్ నగర్ రైల్వే స్టేషన్లో చెన్నై ఎగ్మోర్, వెంకటాద్రి రైళ్లు ఆగాలని అమరచింత ఆత్మకూరు మండలాల ప్రజల అభిప్రాయం మేరకు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేర్వ రాజు తో పాటు ఆత్మకూర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్, జిల్లా నాయకులు కంబలపురం రాము, సురేష్, దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి, బీజేవైఎం నాయకుడు ఆనంద్, మైనార్టీ నాయకులు సమద్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**టీ మీడియా, సెప్టెంబర్ 20 ,ఆత్మకూరు :**



తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్(టి యు సి ఐ) ఆధ్వర్యంలో కేజీబీవీ వర్కర్లకు కనీస గ్రాటియిటి 10 లక్షలు అమలు చేయాలనే డిమాండ్తో సెప్టెంబర్ 22న ఎస్ పి డి కార్యాలయం ముందు మహాధర్నా కు వర్కర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ రావాలని నాగర్ కర్నూల్ జిల్లాలో 20 హాస్టల్ ఉంటే నిన్న ఈరోజు జిల్లా వ్యాప్తంగా 14 కేజీబీవీలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అరుణ్ కుమార్ రాష్ట్ర నాయకులు మౌనిక, అలివేల, టియుసిఐ జిల్లా నాయకులు ఆంజనేయులు కరపత్రాలలో పోస్టర్స్ తో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్స్ తో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ 475 కేజీబీలలో మెజార్టీ పాఠశాలలను కళాశాలగా మార్చి విపరీతమైన పని భారాన్ని వర్కర్ల మీద నాన్ టీచింగ్ మీద మోపి అతి తక్కువ వేతనాలతో బానిసలుగా పని చేయించుకోవడం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ , శివలీల, శ్రీలత, బికినీ ,పార్వతమ్మ ,ఆచాలి, లక్ష్మీదేవి, పారిజాత, రేణుక, మాధవి ,లక్ష్మి, దేవమ్మ ,లావణ్య ,కల్పనాదీప ,బాలమ్మ , శారద, రేణుక, వజ్రమ్మ , పద్మ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**టీ మీడియా,సెప్టెంబర్ 20, ధర్మారం:**

మండల కేంద్రంలో ని ఆదర్శ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థినులు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆట పాటలతో అలరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులందరూ తమ ఇంటి నుండి తీసుకు వచ్చిన వివిధ రకాల పూలు,పసుపు,కుంకుమ,పసుపుతో తయారు చేసిన గౌరమ్మను బతుకమ్మగా పేర్చి మన హిందూ సాంప్రదాయన్ని ప్రస్తుత విద్యార్థులందరికీ తెలిసేలా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టి పడేలా విద్యార్థులు బతుకమ్మ లు తయారుచేశారనికొనియాడారు.విద్యార్థులు స్వయంగా బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయనీ,బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినిలు అందరూ ధైర్యంగా చదువుతో పాటు అన్ని రంగాలలో మంచి విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురాల షెడ్యూల్ విడుదల

### - రాష్ట్రస్థాయి వేడుకలకు ఏర్పాట్లు

**టి మీడియా, సెప్టెంబర్ 20, హైదరాబాద్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ పండగను పెద్దఎత్తున నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఈమేరకు ఏర్పాట్లను చేస్తోంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈనెల 21వ తేదీన హైదరాబాద్ నగర శివారులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల ఆలయం ప్రాంగణంలో రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకలకు శ్రీకారం చుట్టనున్నారు.



**బతుకమ్మ సంబురాల షెడ్యూల్ ఇదే**

22వ తేదీన హైదరాబాద్‌లోని శిల్పారామం, మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి వద్ద బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నారు. 23వ తేదీన నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, 24న భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కరీంనగర్ సిటీ సెంటర్‌లో వేడుకలు నిర్వహించనున్నారు. 25వ తేదీన భద్రాచలం, అలంపుర్ జోగులాంబ ఆలయాల్లో బతుకమ్మ పండగ చేయనున్నారు. 26న నిజామాబాద్‌లో జిల్లాలోని అలీసాగర్, మెదక్, ఆదిలాబాద్‌లలో సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం హైదరాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్‌లో సైకిల్ ర్యాలీ ఉంటుంది. 27వ తేదీన ఉదయం నెక్లెస్ రోడ్‌లో మహిళల బైక్ ర్యాలీ, సాయంత్రం ఐటీ కారిడార్‌లో బతుకమ్మ కార్నివాల్ కార్యక్రమాలు ఉంటాయి. 28న నగరంలోని ఎల్బీ స్టేడియంలో 50 అడుగుల బతుకమ్మ, 10 వేల మందికిపైగా మహిళలతో గిన్నిస్ వరల్డ్ రికార్డే లక్ష్యంగా పెద్దఎత్తున వేడుకలు నిర్వహించనున్నారు.

29న పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీలు, స్వయం సహాయక సంఘాలతో(ఎస్‌హెచ్‌జీ) కార్యక్రమాలు చేపట్టనున్నారు. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతంలో బతుకమ్మ సంబరాలు ఉంటాయి.

30న నగరంలోని ట్యాంక్‌బండ్‌పై గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, వింటేజ్ కార్ల ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ప్రదర్శన, జపనీయుల ప్రదర్శన (ఇకెబానా), సెక్రటేరియట్‌పై 3డీ మ్యాప్ లేజర్ షో కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ ఉంటుంది.

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం**

మన విశిష్ఠ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాల్ని చాటి చెప్పేవి పండుగలు, పర్వదినాలు. వాటిలోనూ ఒక్కో పండుగది ఒక్కో విశిష్టత, ప్రత్యేకత అని చెప్పవచ్చు. అందులో తెలంగాణాకే ప్రత్యేకమైన పండగ బతుకమ్మ పండుగ. బతుకునే తల్లిగా భావించే సంస్కృతికి నిలువుటద్దంలా నిలుస్తుంది ఈ విశిష్ఠమైే వేడుక. ప్రకృతి నుంచి వచ్చే పూలను దేవతగా కొలిచే అపురూప వేడుక బతుకమ్మ. ఇందులో భాగంగా తీరొక్కపూలను బతుకమ్మగా పేర్చి మహిళలంతా ఒక్కచోట చేరి జీవితపాఠాలను పాటలుగా ఆలపిస్తారు. ఆశ్వీయుజ మాసం అమావాస్య రోజున బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. ఆ రోజును పెత్తరామాస, పెద్దల అమావాస్య, మహాలయ అమావాస్య అని కూడా అంటారు. 9 రోజుల పాటు సాగే ఆ వేడుకలకు ముస్తాబయింది తెలంగాణ రాష్ట్రం.

**ఊరు వాడ సందడి వాతావరణంలో**

బంధువులు, చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడమే కాకుండా, కష్టసుఖాలూ పంచుకునే వేదిక బతుకమ్మ అని చెప్పవచ్చు. ఎక్కడెక్కడో ఉన్న ఆడపడుచులు బతుకమ్మ పండుగ సందర్భంగా పుట్టింటికి చేరుకుంటారు. అందుకే ఈ రోజుల్లో ఎక్కడ చూసినా తెలంగాణ ఆడబిడ్డలందరి ముఖాల్లో కొత్తకాంతులు కనిపిస్తుంది. చిన్నా పెద్ద మహిళలంతా కనువిందు చేసే పట్టుచీరలు, పరికిణీలు, లంగా ఓణీలను ధరించి, తలనిండా అందమైన రంగురంగుల పూలతో చేసుకునే అలంకరణ తెలుగు వారికే సొంతమైన ప్రత్యేకమైన అందాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ అలంకరణలో ఆడపడుచులంతా బతుకమ్మ ఎత్తుకుని వీధుల గుండా సామూహికంగా నడిచే అద్భుత దృశ్యం తెలంగాణ రాష్ట్ర గ్రామీణ సంస్కృతి, సామరస్యానికి, సమైక్యతకు అద్దం పడుతుంది.

## శ్రీవాణి హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**టీ మీడియా సెప్టెంబర్ 20, ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ లతా, గంగాధర్, విపి అభిలాష ఉపాధ్యాయులు రుచి, చైతన్య, నాగలక్ష్మి, ఆస్మా, తెలుగు తిరుమలేష్,సతీష్,వెంకటేష్ గౌడ్ రాజశేఖర్, నసీం,నోఫెల్ , పరమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో, పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించరు. వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించి, ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసి, దసరా సందర్భంగా జమ్మి చెట్టును, పాలపిట్టను చూపించడం జరిగింది.పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సందడి చేశారు.చిన్నారులు రంగురంగుల వేషధారణతో ఈ వేడుకలకు మరింత ఆనందాన్ని జోడించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసిమెలిసి పాఠశాల ఆవరణలో బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయకలతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి 'బతుకమ్మ పండుగ', మరియొకటి దసరా (విజయ దశమి). అయితే బతుకమ్మ ఎంగిలిపువ్వు బతుకమ్మ తో మొదలయ్యి సద్దుల బతుకమ్మతో పూర్తి అయి దశమి రోజున దసరా పండుగను జరుపుకుంటామని, చెడుపై మంచిని సాధించడమే దసరా పండుగ యొక్క ప్రత్యేకత అని తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో రామకృష్ణ


**టీ మీడియా,సెప్టెంబర్ 20,ఎండపల్లి:**



మండల కేంద్రంలో ని ప్రాథమిక పాఠశాలను ఎంఈఒ ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా ఆయన ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరుపట్టీలను, ఇతరరికార్డులను పరిశీలించారు. అనంతరంవిద్యార్థులచే పాఠ్యంశాలను చదివించారు.ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ. విద్యార్థుల సామర్థ్యాన్నితెలుసుకునేందుకు పాఠశాలను పరిశీలించడం జరిగిందని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విద్యార్థులు చక్కగా చదువుతున్నారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందరెడ్డిని, తోటి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు రవీందర్రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్,శ్రీధర్, రాజశేఖర్,తిరుపతి, శ్రీదేవి, పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద నీటిలో గల్లంతై నలుగురు మృతి

**టి మీడియా, సెప్టెంబర్ 20, హైదరాబాద్ :**



అన్నమయ్య జిల్లాలో రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఇలియాస్(6) అనే బాలుడు వరద వల్ల మురుగు నీటిలో పడిపోయాడు. అప్రమత్తమైన తల్లి తన కుమారుడిని కాపాడేందుకు యత్నించగా ఆమె కూడా ఆ కాల్వలో పడిపోయింది. వీరిద్దరిని కాపాడేందుకు గణేశ్(30) యువకుడు యత్నించాడు. చివరకు అతను వరదకు కొట్టుకుపోయాడు.సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గవర్నర్ కళ్యాణ మండపం సమీపంలో ముగ్గురి మృతదేహాలను పోలీసులు వెలికితీశారు.మరోవైపు రాయచోటి పట్టణంలోనే కే.రామాపురంలో స్కూల్ నుండి పిల్లలను తీసుకొని వస్తుండగా వరదలో ఆటో చిక్కుకుపోయింది. ఆటోలో ఉన్న ఆరుగురు విద్యార్థులు వరద ఉధృతికి కొట్టుకుపోయారు. స్థానికులు గమనించి ఐదుగురు పిల్లలను కాపాడారు. ఒకటో తరగతి యామిని(7) వరదలో గల్లంతై ప్రాణాలు కోల్పోయింది.




## ట్రిపుల్ ప్లే సేవలు ప్రారంభించనున్న బీఎస్ఎన్ఎల్

### రూ. 299కే ఇంటర్నెట్, వాయిస్ కాల్స్, ఫైబర్‌టీవీ సేవలు

**టి మీడియా, సెప్టెంబర్ 20,హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకే ట్రిపుల్ ప్లే(ఎఫటీటీహెచ్) సేవలను భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) ప్రారంభించనుంది. సెప్టెంబర్ 23 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయని, రూ. 299 నుంచి ధరలు ప్రారంభమవుతాయని సంస్థ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ప్యాకేజీ ద్వారా హై స్పీడ్ ఇంటర్నెట్, అపరిమిత టెలిఫోన్ కాలింగ్, అనేక ఛానెళ్లను అందించే ఫైబర్ టీవీ వంటి మూడు సేవలు ఒకే కనెక్షన్ ద్వారా పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాలకు కూడా అధునిక డిజిటల్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సంస్థ తెలంగాణ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ అన్నారు. ఇక, నగర వినియోగదారుల కోసం ఐపీటీవి, ఫైబర్ టీవీ వంటి ఆడ్-ఆన్ ప్యాకేజీలు కూడా బీఎసఎన్ఎల్ అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్యాకేజీలలో స్కైప్రో, స్మార్ట్ ప్లే టీవీ, ఉల్కా టీవీ వంటి ఓటీటీ సేవలు ఉంటాయని అధికారులు తెలిపారు.